ANDHRA JYOTI, VIJAYAWADA Regd No H. 543

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212 74243

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122895

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై	పోస్టుద్వారా రు.పై
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 – విజయవాడ – 10.

సంపుటి 14
సంచిక 52

విజయవాడ, ఆగస్టు 22, 1973 బుధవారం

4 పేజీలు
16 పైసలు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం! వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

ఢిల్లీలో ఇండో-పాకిస్తాన్ అధికారుల చర్చల భవితవ్యం

ప్రధానితో అజీజ్ అహమ్మద్ సమావేశంపై ఆధారపడి వున్నదట

న్యూఢిల్లీ, ఆగస్టు 21— ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధివర్గాల మధ్య నేటి ఉదయం చర్చలు జరగలేదుకాని, విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఏర్పాటుచేసిన విందులో ఉభయ దేశాల ప్రతినిధులు కలుసుకొన్నారు.

ఇండో-పాక్ చర్చల భవితవ్యం నేటి సాయంత్రం ప్రధాని ఇందిరా గాంధీతో పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు అజీజ్ అహమ్మద్ జరపనున్న సమావేశంపై ఆధారపడి వున్నదని అనుకుంటున్నారు.

ఇరాక్ మరొక సమావేశం జరగగలదని నిన్న ఇక్కడ మీడియా కానవచ్చాయి కాని ఈ సమావేశం నేటి సాయంత్రం 6-15 గంటలకు ప్రధానితో పాకిస్తాన్ ప్రతినిధి వర్గం నాయకుడు అజీజ్ అహమ్మద్ చర్చలు జరిపిన తర్వాత జరిగేది. మందు జరిగేది తెలియరాలేదు.

ప్రస్తుతం జరుగుతున్న చర్చల భవితవ్యం శ్రీమతి గాంధీతో అజీజ్ అహమ్మద్ సమావేశం నిర్ణయిస్తుంది.

ఈ సమావేశం "అత్యంత ప్రధానమైనది" అని అజీజ్ అహమ్మద్ స్వయంగా చెప్పారు.



న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండో పాక్ అధికారుల చర్చలలో శ్రీ అజీజ్ అహమ్మద్ (ఎడమనుంచి రెండవవారు) నాయకత్వాన, శ్రీ హక్సర్ (కుడినుంచి మొదటివారు) నాయకత్వాన పాల్గొంటున్న పాక్, భారతీయ ప్రతినిధివర్గాలు

ఇండో-అమెరికన్ సంబంధాలు: టి. ఎన్. కౌల్ ఆశాభావం

న్యూయార్క్, ఆగస్టు 21— ఇండో-అమెరికన్ భవిష్యత్తు సంబంధాల వల్ల అమెరికాలో నివసిస్తున్న భారత రాయబారి ఆశాభావం వెలిబుచ్చారు.

లాస్‌ఎంజిల్స్‌లో కె. టి. రేడియోలో ఒక ఇంటర్వ్యూలో ఆయన పెక్కు ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ఇండో-అమెరికన్ సంబంధాలు, వాషింగ్టన్ మాస్కోల మధ్య దామరస్యం, వాషింగ్టన్, పీకింగులమధ్య సంబంధాలు, ఇండియా ఎదుర్కొంటున్న ఆర్థికసమస్యలు, ఇండో-చైనా పరిణామాలను గురించిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

గత జూన్‌లో అమెరికా రాయబారి పదవి స్వీకరించిన శ్రీ కౌల్ ఇండియా అమెరికాల మధ్య సంబంధాల గురించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు సహజమని ఇందు దేశాలు తమ విధానాలను పరస్పరం గౌరవించుకొన్నంత కాలం ఇరువురికీ ప్రమాదంలేదని, ఈ విధానాన్ని పరస్పర అవగాహనతో పరిరక్షించాలని ఆయన అన్నారు.

ఇండియా, అమెరికాల మధ్య విదేశాల నూతన దేశానికి సంబంధించిన అవగాహన కలదని, ద్వైపాక్షిక సమస్యలు కూడా శ్రీ కౌల్ తెలియజేశారు.

ఇండో-చైనాలో పోరాటానికి స్వస్తి ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సమావేశానికి ఒప్పందం, ఇతర పరిణామాలలో ఇండియా అమెరికా సంబంధాలలో చిక్కులు తొలగిపోయినవని ఆయన అన్నారు.

ఇన్నాళ్లు రెండు దేశాల మధ్య సంబంధాలకు మరింత శ్రద్ధ కొనవచ్చునన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

లాస్‌ఎంజిల్స్ కిందటివారి ఎవరేనావద్ద శ్రీ కౌల్ నిన్న భారతీయ చిత్రకళా ప్రదర్శనను ప్రారంభోత్సవం చేశారు.

ఇండియా, లాటిన్ అమెరికా దేశాలమధ్య వాణిజ్య సంబంధాలు

శ్రీ స్వర్ణ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21— ఇండియా, లాటిన్ అమెరికా దేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలు మెరుగుపడవలసిన అవసరత కలదని విదేశాంగ మంత్రి శ్రీస్వర్ణసింగ్ ఉద్ఘాటించారు

గత రాత్రి వెనెజులా రాయబారి డాక్టర్ పెడ్రో అల్బా గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ, వెనెజులాకు మిత్రదేశాలతో వర్తకం పెరుగుతున్నదని, ఈ విషయంలో వాణిజ్యానికి ఇండియా సిద్ధంగా వున్నదని ఆయన తెలియజేశారు.

ఇండో-సూడాన్ వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21— ఇండియా, సూడాన్‌ల మధ్య వాణిజ్య, ఆర్థిక రంగాలలో సహకారాభివృద్ధికి గల అవకాశాల గురించి పరిశీలించడానికి నేడిక్కడ చర్చలు ప్రారంభమైనాయి

సూడాన్ ప్రతినిధివర్గానికి భారత వ్యాపారకా మంత్రి శ్రీ డి. పి. ధార్ స్వాగతం చెబుతూ, వివిధ రంగాలలో కాసు గడించిన అనుభవంతో శ్రీ కిషామాధ్యాలలో సూడాన్ పాలనసంస్థకొనడానికి ఇండియా సంసిద్ధంకాగలదని హామీనిచ్చారు.

సూడాన్ ప్రతినిధివర్గానికి ఆర్థికమంత్రి సయ్యద్ ఇబ్రహీం మాసెమ్ మన్సూర్ నాయకత్వం వహిస్తున్నారు.

ఈ సమావేశానికి వాణిజ్య సహాయ మంత్రి శ్రీ డి. పి. చట్టోపాధ్యాయ కూడా హాజరైనారు.

అజీజ్, గాంధి చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 21— ప్రధాని శ్రీమతి గాంధి, పాక్ ప్రతినిధివర్గం నాయకుడు అజీజ్ అహ్మద్‌ల మధ్య చర్చలు నేటి సాయంత్రం 6-15 గంటలకు ప్రధాని నివాసస్థానంలో ప్రారంభమయ్యాయి.

అజీజ్‌తోపాటు విదేశాంగ కార్యదర్శి అనూ షాహ, పాక్ విదేశాంగ కార్యాలయం డైరెక్టరు జనరల్ అబ్దుల్ సత్తార్ వున్నారు.

శ్రీ హక్సార్ నాయకత్వాన భారత ప్రతినిధివర్గం సీనియర్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

టర్కీష్ విదేశాంగ మంత్రి హర్షం

ఉపఖండంలో సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ఇండో-పాక్ చర్చలవల్ల ఇక్కడకు వచ్చిన టర్కీ విదేశాంగమంత్రి ఉమర్ హాక్ అయోన్ నేడు హర్షం ప్రకటించారు.

తన ఇండియా పర్యటన రోజునే మంచి వార్త ను వినగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

రెండు రోజుల పర్యటనకై ఇక్కడకు వచ్చిన శ్రీ ఉమర్‌కు విమానాశ్రయంలో భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ స్వాగతం చెప్పారు

తమ ఇద్దరి మధ్య ప్రయోజనకరమైన చర్చలు జరిగాయని శ్రీ సింగ్ తర్వాత అన్నారు

పశ్చిమ బెంగాల్ రాజకీయాలు

కాంగ్రెసుతో కమ్యూనిస్టుపార్టీ తెగతెంపులు తప్పవా?

కలకత్తా, ఆగస్టు 21— పశ్చిమ బెంగాల్ సంకీర్ణమంత్రి ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ అలయెన్స్ భావి కార్యక్రమాలు కూడా అమోదించిన విధానాలు అనుగుణంగా లేకపోతే దానినుంచి వైదొలగవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధికి ఆదేశించడానికి కార్యవర్గానికి అధికారమిస్తూ రాత్రి సంతం తీర్మానించింది

ఆగస్టు 17 నుంచి 19 వ తేదీవరకు జరిగిన సమావేశంలో ఈమేరకు పార్టీ అమోదించిన తీర్మానాన్ని నేడు విడుదల చేశారు.

రాత్రంతా కాంగ్రెసు నాయకత్వం, మంత్రివర్గం ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ అలయెన్స్ పని చేసే విధానంపై, ఆమోదించిన 17 అంశాల కార్యక్రమాన్ని అమలుపరచడం వల్ల ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నట్లు ఈ తీర్మానం ఆరోపించింది.

హైదరాబాద్ నగర పాలక అధికారులపై తీవ్రారోపణలు

అవినీతి నిరోధకశాఖచే ఫైళ్లు, పత్రాల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— నగరపాలక సంస్థలోకి చెందిన పలువురు అధికారులపై అవినీతి నిరోధక శాఖాధికారులు అనేక ఫైళ్ళను, పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు వర్తకులు, వ్యాపారస్థులు తెలుపుతున్నారు.

సెప్టెంబరు 1 వ తేదీ నుంచి నగరపాలక సంస్థ ఎన్నికలు జరగనున్నందున ఇలా అధికారులపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలను పరిశీలించవలసిందిగా ప్రభుత్వం అవినీతి నిరోధక శాఖను ఆదేశించింది.

సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి అయిన స్పెషల్ ఆఫీసర్ హోదా దృష్ట్యా వుండు శాఖ విధానాలను ఎప్పుడూ అధికం మేరకు అవినీతి నిరోధక శాఖాధికారులు అతి రహస్యంగా కొనసాగిస్తున్నారు.

గత మూడు జిల్లాల అవినీతి నిరోధక శాఖ అధికారులు తీసుకువెళ్లిన ఫైళ్లలో రోడ్లు, డ్రయినేజ్, పరిధిలు విధానాల కార్యక్రమాలకు చెందినవి చాలా వున్నాయని కార్పొరేషన్ వర్గాలవారు తెలిపింది.

రెండు సంవత్సరాల క్రితం జరిగిన ప్రజాయం సమయంలో కొట్టి వేయబడిన పనులు కూడా ఇప్పుడు క్రమపద్ధతి రోడ్లు బాగా దెబ్బతిన్నాయి

వాటిని మరమ్మతులు చేసి, అడుగు కంటే చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి పన్నెండు రూపాయలు మంజూరు చేసింది

ఈ కార్యక్రమాలు పత్రికలకు పత్రికలకే కాక, కొన్నిసమయాలు ప్రారంభం కావడానికి ముందుపే ఎలా జరుగుతున్నట్లు రికార్డులలో చూపి కంట్రాక్టర్లకు పెద్ద మొత్తంలో చెల్లించినట్లు వచ్చిన ఆరోపణలు ప్రభుత్వాన్ని కలవరపరచాయి.

ఇందుకు సంబంధించిన అనేక అక్రమాలను కొన్ని స్థానిక పత్రికలు గత రెండు మూడు వారాలుగా, ధారావాహికంగా ప్రచురించడం ప్రభుత్వ ఉత్తర్వులకు దోహదం చేసినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి.

నగరంలో కొత్తరోడ్ల నిర్మాణం, పాత వాటి మరమ్మతుల విషయంలో కూడా అక్రమాలు జరిగినట్లు తెలుస్తున్నది. కాంట్రాక్టర్లకు అక్రమంగా ధనం చెల్లించడం జరిగిందనే ఆరోపణలు చాలా వెలుగులోకి వచ్చాయి. ఉక్కు, సిమెంటు వంటి సరుకుల కొనుగోలు వ్యవహారాలలో కాస్త పెద్ద మొత్తంలో కిటుకు దుర్వినియోగం అయినట్లు తెలిసింది

"చక్కెర ధరలో తగ్గుదల అసాధ్యం"

మిలు యజమానుల సంఘం ప్రతినిధి ప్రకటన

మద్రాసు, ఆగస్టు 21 — ఇండియన్ సుగర్ మిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. మదనాయకిశ్రీ నేడిక్కడ మాట్లాడుతూ ఎంతవారి అంచనాల 1972-73 వ సంవత్సరంలో 33.70 లక్షల టన్నులకు సుమారు 1973-74 వ సంవత్సరంలో 42 లక్షల టన్నులకు పెరిగగలదని భావిస్తున్నప్పటికీ, స్వేచ్ఛాయుతమైన మార్కెటింగ్ చక్కెర ధరలలో తగ్గుదల ఏ మాత్రం వుండబోదని ప్రకటించారు

చెరకు ధర హెచ్చుగా వున్నప్పుడు, ఎక్స్‌ఫాక్టరీ సుంకం రద్దుకంగా వున్నప్పుడు చక్కెర ధరలు తగ్గడం అసాధ్యమని శ్రీ పిళ్ళై చెప్పారు.

ఇందిరా బ్రిగేడ్ దక్షిణ ప్రాంతం మహాసభ

ప్రధాని హాజరుకావచ్చునట

బెంగుళూరు, ఆగస్టు 21 —ఇక్కడ సెప్టెంబరు మూడవ వారంలో జరగనున్న ఇందిరా బ్రిగేడ్ దక్షిణ మండల మహాసభలో ప్రసంగించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించినట్లు జోనల్ కమాండెంట్ డాక్టర్ ఎం. డి. నంజరాజ నేడు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఏడుమండలాలకు చెందిన దక్షిణ రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, గోవా ప్రాంతాలనుంచి కార్యకర్తలతో పాటు దాదాపు వెయ్యిమంది వలంటీర్లు ఈ బ్రహ్మాండమైన ర్యాలీలో పాల్గొనగలరని ఆయన ప్రకటించారు.

లెబనాన్ విమానం దారి మళ్ళింపు

ఇజ్రాయెల్ చర్యకు అంతర్జాతీయ సంస్థ ఖండన

మాంట్రియల్, ఆగస్టు 21—గత 10వ తేదీన లెబనాన్ పౌర విమానాన్ని ఇజ్రాయెలి బలవంతంగా దారి మళ్ళించడాన్ని అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ జనరల్ కౌన్సిల్ ఖండించింది.

ఈ సమావేశానికి మొత్తం 30 మంది సభ్యులలో మరి 28 మంది హాజరైనారు. ఈ తీర్మానాన్ని చేతులెత్తడంద్వారా ఆమోదించారు.

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థలో మొత్తం 129 దేశాలకు సభ్యత్వం వుంది

పశ్చిమ ఆసియాలో పరిస్థితి

విలియమ్ రాజర్స్ హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 1— పశ్చిమ ఆసియాలో పరిస్థితి అత్యంతంగా వున్నదని, దీనివల్ల పెక్కు ప్రమాదాలు ఏర్పడగలవని అమెరికా విదేశాంగమంత్రి విలియమ్ రాజర్స్ హెచ్చరించారు.

ఆయన ఇక్కడి ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, అక్కడ తిరిగి సంప్రదింపుల ప్రారంభంకావడంవల్ల ఏ సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు.

సంప్రతింపుల ద్వారా మాత్రమే శాంతి నెలకొనగలదన్న విషయాన్ని ఇజ్రాయెల్, అరబ్ దేశాలు గుర్తించగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తమమధ్య గల విభేదాలపరిష్కారానికి సంప్రతింపులను ప్రారంభించడానికి రెండు కూటములు రెండు నిర్మించిన, ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించిన విషయాన్ని రాజర్స్ గుర్తుకు తెచ్చారు.

సెల్లూరు, ప్రకాశంజిల్లాల అభివృద్ధి కృషికి ప్రాధాన్యం

గవర్నర్ సలహాదారు శ్రీ పరీన్ ప్రకటన

నెల్లూరు, ఆగస్టు 21—ప్రకాశం, నెల్లూరు జిల్లాలు పిరిచ గా వెనుకబడినప్రాంతాలని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. పి. పరీన్ నేడిక్కడ చెప్పారు.

అందువల్ల ఈ జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఇప్పటికంటె వేగంగా చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందని కూడా ఆయన చెప్పారు.

ఈ రెండు జిల్లాలలో వారుగు రోజుల పర్యటన జరిపిన అనంతరం, జిల్లాలలోని పరిస్థితి తన అభిప్రాయాన్ని వివరిస్తూ శ్రీ పరీన్ పత్రికాగోష్ఠిలో ఈ విషయం చెప్పారు.

సోమశిల ప్రాజెక్టుతోపాటు పక్కకాలువలు నెలూరు జిల్లాలో ఇంకా పెండింగ్‌లోనే వున్నాయని ఆయన ప్రణాళికా కాలంలో నీటి వనరుల అమలుజరగవలసిన ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇదే విధంగా ప్రకాశం జిల్లాలో అనేక స్వయం ఉపాధికల్పన ఎత్తికాలు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.

నెల్లూరులో నేటి ఉదయం శ్రీ పరీన్ స్వయం ఉపాధి పథకం క్రింద అనుమతి పత్రాలను మంజూరు పత్రాలను పార్టీ మిక వేత్తలకు అందజేశారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పథకం అమలు మిక్కిలి నెమ్మదిగా కొనసాగుతున్నందుకు ఆయన ఆశాభంగం వెల్లడించారు. స్వయం ఉపాధి పథకం క్రింద వచ్చిన 294 దరఖాస్తులలో ఇంత వరకు 68 దరఖాస్తులు మాత్రమే పరిశీలించడం పూర్తి అయిందని ఆయన అన్నారు. మిగిలిన ప్రతిపాదనలకు మంజూరులను త్వరగా పూర్తి చేయడానికి త్వరలో జిల్లా అధికారులతో, పరిశ్రమలశాఖ అధికారులతో సమన్వయ సంఘాన్ని వెలకొల్పనున్నట్లు ఆయన ప్రకటించారు.

హరిజనులకు ఇళ్ళ స్థలాలు

ఇక్కడకు సమీపంలోని మాళ్ళూరుపేట వద్ద 78 మంది హరిజనులకు ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీచేసిన తరువాత ప్రసంగిస్తూ, బలహీన వర్గాలకు తోడ్పడడానికి ప్రభుత్వం ఉత్సాహంతో వున్నదని ఆయన చెప్పారు.

హైదరాబాద్ వెళ్ళే నిమిత్తం శ్రీ పరీన్ కాసేపట్లో మద్రాస్ వెళ్ళారు.

భోపాల్, ఇండోర్‌లలో కర్ఫ్యూ తొలగింపు

భోపాల్, ఆగస్టు 21— భోపాల్, ఇండోర్ పట్టణాలలో తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడినందున నేటి ఉదయం కర్ఫ్యూను తొలగించారు.

బంగ్లాదేశ్‌లో తిరిగి వరదలు

ఢాకా, ఆగస్టు 21— బంగ్లాదేశ్ నదులకు తిరిగి వరదలు వచ్చాయి. ఇటీవల బంగ్లాదేశ్ నదులకు వరదలు రావడం ఇది మూడవసారి. తొలిసారి వచ్చినప్పుడు ఆరు జిల్లాలకు వరద దెబ్బకు గురయినవి.

తిరిగి ఈసారి వచ్చిన వరదవల్ల కొమిల్లా జిల్లాలోని చాందీపూర్ రేవుకు ముప్పు ఏర్పడినట్టు ఇక్కడకు అధికారిక వార్తలు అందాయి.

ప్రస్తుత వరదలలో ఇరిసాల్, కుషియా జిల్లాలకు విశేష నష్టం వాటిల్లినది. మైమన్‌సింగ్, గోపాలగంజ్ నదులకు గండ్లు పడ్డాయి.

పాకిస్తాన్‌లో వరద బీభత్సం : చౌ ఎన్-లై సానుభూతి

న్యూఢిల్లీ, ఆగస్టు 21— పాకిస్తాన్‌లో ఇటీవల వరదలవల్ల విశేష జననష్టం కలిగినందుకు సానుభూతి తెలుపుతూ ప్రధాని శ్రీ జుల్ఫీ ఎ. భుట్టోకు చైనాప్రధాని శ్రీ చౌ ఎన్-లై ఒక సందేశం పంపారు

ఈ భుట్టో వరద పరిస్థితిని పరిశీలించడానికి లాహోర్‌నుంచి నేడు ముల్తాన్ వెళ్ళారు కష్టాలను సాహసంతో ఎదుర్కొన్న పలువిధాలా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బొంబాయి డాక్టర్ల సమ్మెకు ప్రైవేట్ ఆస్పత్రుల సమర్థన

బొంబాయి, ఆగస్టు 21— బొంబాయి నగరంలోని ప్రభుత్వ, మునిసిపల్ ఆస్పత్రులలో నేటితో అయిదు రోజులుగా జరుగుతున్న డాక్టర్ల సమ్మె నేడు ప్రయివేట్ ఆస్పత్రులకు కూడా వ్యాపించింది.

సమ్మె చేస్తున్న డాక్టర్ల కోర్కెలకు సమర్థనగా ఆదు ప్రధాన ప్రయివేట్ ఆస్పత్రులలో వి డాక్టరు అయుర్వేదం, అలోపతి వైద్య శాఖాల విద్యార్థులు నేడు 48 గంటల సమ్మె ప్రారంభించారు.

నగరంలో వి రెండు డంత వైద్య శాఖాలలోని విద్యార్థులు నాగపూర్‌లోని వైద్య శాఖాల విద్యార్థులు కూడా గురువారంనుంచి మూడు రోజులపాటు సమ్మె చేయడానికి సిద్ధంగా వున్నామని మహారాష్ట్ర రెసిడెంట్ డాక్టర్ల సంఘానికి తెలియజేశారు.

సమ్మెచేస్తున్న డాక్టర్ల కోర్కెలవల్ల అన్ని ప్రధాన రాజకీయ ప్రతిపక్షాలు తమ సమర్థనను తెలియజేశాయి.

సమ్మెచేస్తున్న డాక్టర్ల కోర్కెలను సమర్థిస్తూ హింద్ మజ్దూర్ సభాయ్ అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ మోరె, సోషలిస్టు పార్టీ బొంబాయి శాఖ అధ్యక్షుడు డాక్టర్ జి. జి. పరీక్, జనసంఘ్, స్వతంత్ర పార్టీల నాయకులు ప్రకటనలు చేశారు.

తమ సర్వీసులను రద్దుచేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకునే వరకు తర్వాత జరిపే సమస్య లేదని రెసిడెంట్ డాక్టర్ల సంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు.

హైదరాబాద్ "విద్యార్థుల సమ్మెలకు వ్యతిరేకిని"

"విద్యార్థులు రాజకీయాలలో అనవసరమైన పాత్ర వహించడం వ్యతిరేకిని కాను. అయితే విద్యార్థుల సమ్మెలు జరపడం, తరగతులను, పరీక్షలను బహిష్కరించడం వంటి తర్వాతలకు నేను వ్యతిరేకి" నని శ్రీ పరీన్ మోహూర్ గ్రామంలో ఒక హైస్కూల్ భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

విద్యార్థులకు అన్నిటికంటె వారి చదువులు ముఖ్యం కావాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో వనస్పతి పంపకానికి ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— రాష్ట్రంలో వనస్పతి కొనరేటివ్ సొసైటీల ద్వారా పంపకం చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

అంత నగరాలలో ఆగస్టు నెలకు మూడు బజార్, పరిశ్రమలు సహకార సమాఖ్య హెచ్. సి. సి. ఆర్. ఎస్. ల ద్వారా 320 టన్నుల వనస్పతి విడుదలకు ఉత్తర్వులిచ్చింది. జిల్లాలలో కూడా ఇదే విధమైన ఏర్పాట్లు చేసినట్లు నేడు ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలనుబట్టి తెలుస్తున్నది.

నూరు రూపాయల నోట్ల రద్దుకు డి. ఎం. కె. మద్దతు

మద్రాసు, ఆగస్టు 21—అన్నాడి.ఎం.కె. నాయకుడు శ్రీ ఎం.జి. రామచంద్రన్ పలు సమస్యలు సమీపవాడు న్యాయశాఖ మంత్రి శ్రీ మాధవన్ అసెంబ్లీలో కేంద్ర ప్రభుత్వం నూరు రూపాయల నోట్లను రద్దుచేసే దానిని తమ ప్రభుత్వం బలపరచగలదని చెప్పారు.

శ్రీ మాధవన్ పత్రికలవారితో మాట్లాడుతూ ఎది రూపాయలకంటె ఎక్కువగల ఏ కరెన్సీ నోటును రద్దుచేసినా డి.ఎం.కె. బలపర్చగలదని అన్నారు.

కరెన్సీ నోట్లను రద్దుచేయడం మాత్రమే గుప్త ధనాన్ని వెలికి తీయడానికి మార్గం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ చేసిన ప్రకటనను అయన జ్ఞప్తికి తెచ్చారు.

అవినీతి ఆరోపణలనుంచి తమను తాము కాపాడుకోవడానికి గుప్తధనాన్ని వెలికి తీయడానికి తమకు హెచ్చు అధికారాలు ఇవ్వకపోవడంలేదని డి. ఎం. కె. ప్రభుత్వం కోరుతున్నదని శ్రీ ఎం. జి. రామచంద్రన్ నిన్న ఆరోపించారు.

నిమ్మాయం కొరత కారణంగా కన్నూర్, తిల్లిచేరి ఎస్టేటులలో కొన్ని హోటళ్ళను మూసివేశారు.

సూపర్ బజార్లకు కొద్దిపాటి లాభాలైనా వుండేటట్టు కృషి

రాష్ట్ర ప్రభుత్వం అదనపు కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 21— సూపర్ బజార్లకు కనీసం నామమాత్రపు లాభాలు వచ్చేటట్టు అయినా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. కాదర్ నేడు వాటి యాజమాన్యాలను కోరారు.

సూపర్ బజార్ దుకాణాల పేర్చుదనం అసంతృప్తికరంగా వున్నదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

కల్పిత (సూపర్ బజార్) పత్తిగిడ్డి శాఖకు శ్రీ కాదర్ ప్రారంభోత్సవం చేస్తూ చిల్లర వర్తకులు లాభాలు గడించగలరని సూపర్ బజార్లు నష్టంమీద నడుస్తున్నాయని అన్నారు. సూపర్ బజార్లు, పరిశ్రమల సహకార సంస్థలు కనీసం కొంత నామమాత్రపు లాభాలతో నైనా నడవకపోవడానికి గల కారణాలు ఏమిటో అంతుపట్టడంలేదని ఆయన పేర్కొన్నారు.

(శ్రీ కాదర్ సూపర్ బజార్లకు చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.)

ఆయన ఇంకా మాట్లాడుతూ సూపర్ బజార్లు ప్రారంభించడానికి నిర్దేశించిన పథకం ఉద్దేశ్యాలు, ఆశయాలనుంచి ప్రస్తావించి పరిశ్రమల శాఖ అధికారులు ఇటువంటి సంస్థలు కలిగించవలసిన కొద్దిపాటి పెరిగాయని అన్నారు.

సూపర్ బజార్లు ధ్యేయమని అన్నారు. ఈ కారణాన పరిశ్రమల శాఖ వల్ల సూపర్ బజారులో వి దుకాణాలందాకు మర్యాదగా వ్యవహరించేటట్టు చూడాలని సూపర్ బజార్ల యాజమాన్యాలకు సూచించారు.

సూపర్ బజారుకు వైస్ చైర్మన్‌గా వున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ టి. వి. రామారావు మాట్లాడుతూ ఆంధ్ర జిల్లాలలోని మిగులు నియ్యం నిల్వలు అరిడు చేయడానికి సూపర్ బజార్లు ప్రభుత్వం మంచి అవకాశమని పొందాయని అన్నారు.

జీవితావసర వస్తువులు తదితర వస్తువులను చౌక ధరలకు సరఫరా చేయడానికి వీలుగా సూపర్ బజార్లు తమ కొనుగోలు విధానాన్ని తక్కువదిద్దిడం జరుగుతుందని అన్నారు.

సూపర్ బజార్ల డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ సూపర్ బజార్ల అమ్మకాలు 1967-68లో 1.2 కోటి రూపాయల మేరకు వున్నాయని, అవి గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రెండు కోట్లకు పెరిగాయని అన్నారు.

1973 ఆగస్టు 22 బుధవారం	1973 ఆగస్టు 23 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ నవమి: రా॥ 10_27 రోహిణి: రా॥ 10_14 వర్జ్యం: ఉ॥ 2_45, రా॥ 3_28	శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ దశమి: రా॥ 8.04. మృగశిర: రా॥ 8.38 వర్జ్యం: తె॥ 4_26

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

నాగ విద్రోహుల సమస్య

చాలా కాలంగా భారతదేశానికి తూర్పు సరిహద్దులలో చికాకు కలిగిస్తున్నట్టిది నాగ విద్రోహుల సమస్య. దీన్ని సంప్రతింపుల ద్వారా పరిష్కరించడానికి భారత ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలే చేసిందిగాని విఫలమైంది. ఈ కారణంగా అది కొంతకాలంగా దృఢవైఖరిని అవలంబించి, విద్రోహాన్ని అణచివేయడానికి యత్నిస్తున్నది. ఈ వైఖరి కొంత వరకైనా ఫలించిన దనడానికి ఇటీవల పలువురు నాగవిద్రోహులు భారత ప్రభుత్వానికి లొంగిపోవడమే నిదర్శనం.

నాగ విద్రోహులలో చాలా వర్గాలున్నాయి. వీటిలో కడచిన 16 వ తేదీన నాగాల్యాండ్ గవర్నరుకు లొంగిపోయింది ఒక వర్గం మాత్రమే. అది నాగాల్యాండ్ విప్లవ ప్రభుత్వం పేరుతో వ్యవహరిస్తున్న వర్గం.

అయిదేళ్ళ క్రిందట — 1968 లో — ఈ వర్గం తక్కిన తీవ్రవాద నాగ విద్రోహుల నుంచి చీలిపోయింది. దీనికొక "అధ్యక్షుడు", "ప్రధాని", "సేనాధిపతి" వున్నారు. వెయ్యిమంది వరకు అనుచరు లున్నారు. రాకెట్ ప్రయోగసాధనాలు, మోర్టార్లు, చైనాలో తయారైన రైఫిల్స్ వంటి అధునాతనాయుధాలున్నాయి. ఈ వర్గంలోని 600 మంది గత వారంలో లొంగిపోయారు. మిగిలినవారు కూడా త్వరలో లొంగిపోనున్నారు.

ఇది హర్షించదగు పరిణామమే కాని, వీరి లొంగుబాటుతో నాగభూమిలో పూర్తిగా శాంతి నెలకొనబోవడంలేదు. ఇప్పటికి కూడా విద్రోహ చర్యలు సాగిస్తున్న వర్గాలు మరి కొన్ని వున్నాయి. ఒకనెల రోజులుగా ఈవర్గాలు విద్రోహ చర్యలను ఉధృతం చేసున్నాయి కూడా. ఇవి ప్రస్తుతం బ్రిటిష్ పౌరుడుగా లండన్‌లో వుంటున్న ఏజో నాయకత్వాన్ని సమర్థించే వర్గాలు.

ఇటీవల ఏజో ఆదేశాన్ని పురస్కరించుకొని ఈ విద్రోహ వర్గాలు భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి సిద్ధపడినవి కాని, భారత ప్రభుత్వం ఇందుకు నిరాకరించింది. ఇదివరలో పెక్కుసార్లు ఈ విధంగా విద్రోహవర్గాలు సంప్రతింపులను కోరడం, సంప్రతింపులు జరుగుతున్న కాలంలో చెదరిపోయిన తమ బలాలను కూడగట్టుకొని వాటిని పటిష్ఠం చేసుకొనడానికి కాల్పుల విరమణను వినియోగించుకొనడం జరిగింది. తిరిగి అట్టి అవకాశాన్ని విద్రోహులకివ్వరాదని భారత ప్రభుత్వం నిశ్చయించింది. అంతేకాదు, నాగ ప్రాంతం భారతదేశం నుంచి విడిపోయి స్వతంత్ర రాజ్యంగా అవతరించాలన్న కోర్కెను విద్రోహులు విరమించనంతకాలం వారితో సంప్రతింపులు జరపడంవల్ల ప్రయోజనంలేదు, అది మాత్రరీత్యా సమర్థనీయం కూడా కాదు.

ఇటీవల లొంగిపోయిన నాగ జాతీయులను భారత ప్రభుత్వం సరిహద్దు భద్రతా దళంలో చేర్చుకొన్నది. వీరిని మిగిలిన విద్రోహ వర్గాలతో పోరాటానికి వినియోగిస్తారట. లొంగిపోయిన వారికి క్షమాభిక్షను ప్రసాదించగలమని భారత ప్రభుత్వం చేసిన ప్రకటనను వినియోగించుకుని మిగిలిన విద్రోహవర్గాలు కూడా లొంగిపోయే వరకు వారి పట్ల దృఢ వైఖరి వహించడం తప్ప మార్గాంతరం లేదు.

వెంకటాపూర్ గ్రామస్థుని హత్య

నక్సలైట్ల ముఠాచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, ఆగస్టు 21— నక్సలైట్లుగా చెప్పబడుతున్న అయిదుగురు వ్యక్తులతో ఒక ముఠా, ఇక్కడికి సుమారు 50 కిలోమీటర్ల దూరానవున్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన దొంతు లచ్చిరెడ్డి అనువానిని గత శనివారంనాడు హత్య చేసినట్టు నేడు ఇక్కడికి అందిన అధికారవార్తలవల్ల తెలుస్తున్నది.

నక్సలైట్ల మృతుని దగ్గర 20 వేలు చెల్లించమని కోరారని అతను తన వద్దవున్న దు. 5 వేలు యిచ్చి మిగతా మొత్తాన్ని తరువాత యివ్వడానికి అంగీకరించాడని అధికారవార్తలలో పేర్కొనబడినది.

తరువాత నక్సలైట్ల దొంతు లచ్చిరెడ్డిని గొడవలతో వారికి అతని వద్దవున్న దు. 5 వేల మొత్తాన్ని తీసుకొని వెళ్ళినట్టు దానిలో తెలుపబడినది.

"విద్యుత్ సౌధ" ఆవరణలో మసీదు

ఎలక్ట్రిసిటీ బోర్డుచే నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— 1948 లో నిజాం పాలనతోపాటే, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మసీదులు నిర్మించే సంప్రదాయానికి స్వస్తి జరుగగా, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఇపుడు ఈ సంప్రదాయాన్ని పునరుద్ధరించింది.

కొందరు ఉద్యోగుల విజ్ఞప్తిని పురస్కరించుకుని విద్యుచ్ఛక్తిబోర్డు ప్రధాన కార్యాలయం "విద్యుత్ సౌధ" ఆవరణలో ఒక మసీదు నిర్మించాలని ఇటీవల నిర్ణయించింది.

సుమారు పదివేల రూపాయల ఖర్చుతో మొన్నటి — మసీదు నిర్మాణం పూర్తి అయినట్టు తెలిసింది.

నిక్సన్ హత్యకు కుట్ర

అమెరికన్ గూఢచారి శాఖ వెల్లడి

వాషింగ్టన్, ఆగస్టు 20— ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ న్యూఆర్లియన్స్ మీదుగా వెడుతున్న సమయంలో ఆయనను హత్యచేయడానికి జరిగిన కుట్రను తాము కనుగొన్నట్టు అమెరికా గూఢచారి శాఖవారు నేడు ప్రకటించారు.

కొందరు ఉద్యోగుల విజ్ఞప్తిని పురస్కరించుకుని విద్యుచ్ఛక్తిబోర్డు ప్రధాన కార్యాలయం "విద్యుత్ సౌధ" ఆవరణలో ఒక మసీదు నిర్మించాలని ఇటీవల నిర్ణయించింది.

సుమారు పదివేల రూపాయల ఖర్చుతో మొన్నటి — మసీదు నిర్మాణం పూర్తి అయినట్టు తెలిసింది.

న్యూఆర్లియన్స్‌లో ప్రసంగం పూర్తి అయినట్టు గూఢచారి శాఖ ప్రతినిధి జాక్ వార్నర్ వెల్లడించాడు.

"దేశంలో ప్రస్తుత దుస్థితికి పరిష్కారం విప్లవమే"

పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 20— నేటి ఆర్థిక చిక్కులనుంచి, రాజకీయపు అనిశ్చితినుంచి దిగజారిపోతున్న నైతిక విలువలనుంచి దేశాన్ని విప్లవంతప్ప మరొక దేనీ కాపాడజాలదని పాతకాంగ్రెస్‌నాయకుడు శ్రీ కామరాజ్ అన్నారు.

తమిళంలో రోజూ సాయంత్రం వెలువడే పత్రిక "అలమ్ ఓసాయి" ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ పై విధంగా అన్నారు.

"నేటి ఉద్విగ్న సమయంలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించి, ప్రజా బాహుళ్యంలో వ్యక్తమవుతున్న ఆవేదనను ప్రతి వినియోగించుకుని దేశాన్ని నడిపించగల మహాత్మా గాంధి వంటి నాయకుడు నేడు లేకపోవడం దురదృష్టం" అని ఆయన అన్నారు.

నేటి ఆర్థిక సంక్షోభం గురించి, సామాన్య మానవుని కడగండ్ల గురించి శ్రీ కామరాజ్ లోతుగా వివరిస్తూ, చుక్కలంటుతున్న ధరలవల్ల కలిగిన ఇక్కట్ల నుంచి ప్రజలను కాపాడేదిపోయి "ప్రజలను మోసంచేసేందుకు" రాజకీయ నాయకులు ఒకరికొకరు పోటీ పడడం వల్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

"ఈ పరిస్థితి ఇలాగే కొనసాగినట్టయితే దేశం అగాధంలోనికి పోవడం అనివార్యం. ఇదే నన్ను బాధ పెడుతున్న విషయం" అని ఆయన అన్నారు.

నేటి రాజకీయోద్యోగం దోరణి నిస్సహనం గురించి మాట్లాడడం, ఎవరికీవారు తాము ప్రగతిశీలురమని చెప్పుకోవడంలో పోటీ పడడమేనని అన్నారు.

వీరు మాటలతో జనాన్ని మోసగిస్తున్నారని అన్నారు. "అత్యుదయం" అన్నమాట నేడు భారత రాజకీయాలలో "అత్యుదయకరమైన మోసం"గా తయారైనదని శ్రీ కామరాజ్ అన్నారు.

పెక్కు రంగాలలో దేశం "క్షీణదశ"లో వున్నదని అన్నారు.

"ప్రభుత్వం పెక్కుతట్టాలు చేసింది. అవరిమితమైన అధికారాన్ని వినియోగించింది అయినా, పేద ప్రజల పరిస్థితులను మార్చడంలో అది అయ్యవదమైనదా అని ప్రశ్నించాడు.

అవినీతి స్వైరవిహారం చేస్తుండగా ఏ తట్టాలు ప్రజాబాహుళ్యాన్ని సముద్ధరించ జాలవు అని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

శ్రీహరికోట రాకెట్ కేంద్రం విశిష్టత

శ్రీ కులకర్ణి వివరణ

తిరువేంద్రం, ఆగస్టు 21— విక్రమ్ సారాభాయ్ రోదసి పరిశోధన కేంద్రం కంట్రోలర్ శ్రీ ఎస్. వి. కులకర్ణి విన్న ఇక్కడ మాట్లాడుతూ ప్రస్తుతం తమ కేంద్రంలోవున్న ఏ విభాగాన్ని అన్య ప్రాంతాలకి తరలించే ఉద్దేశం లేదని స్పష్టంగా చెప్పారు.

తుంబా కేంద్రంలో ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించగలమని కీర్తిశేషులైన డాక్టర్ విక్రమ్ సారాభాయ్ వాగ్దానం చేయడం జరిగిందో వాటి నన్నిటిని తప్పక కొనసాగించగలమని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీహరికోట కేంద్రంగురించి పేర్కొంటూ, తాము అక్కడి 35 000 ఎకరాల భూమిని సేకరించగలిగామని, అది నివాసయోగ్యమైన ప్రాంతం కూడా కాదని శ్రీ కులకర్ణి చెప్పారు.

అందుచేత శ్రీ హరికోట కేంద్రం నుంచి పెద్దతరహా రాకెట్లను, ఉపగ్రహాలను ప్రయోగించవచ్చునని, అక్కడి సుదీర్ఘ ప్రాంతం దాదాపు ఎనిమిది కిలోమీటర్ల వరకువుంటే, తుంబాలో ఆరు కిలోమీటరు మాత్రమే వున్నదని ఆయన వివరించారు.

పెద్ద తరహా రాకెట్లు, ఉపగ్రహాలను తూర్పునుంచి ప్రయోగించడం సర్వదా ప్రయోజనకరమని, కేప్‌కెనెడీ లాంటి శ్రీహరికోట విశిష్టత ఇదేనని ఆయన అన్నారు.

రైల్వే ఉద్యోగుల నాయకుడు

శ్రీ శశిభూషణరావు విజ్ఞప్తి

విశాఖపట్నం ఆగస్టు 21— ఈ నెల 24వ తేదీన బంద్ జరుపవలసిందిగా జాతీయ పక్ష పార్టీ విధించిన పిలుపును అమోదించవలసిని అఖిల భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణరావు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రాజకీయ బంద్‌లవల్ల సమస్యలు పరిష్కారం కావడానికి బదులు, మరింత సంక్షోభం వృద్ధిస్తాయని ఆయన అన్నారు. రవాణాకు అంతరాయం కల్గించడంవల్ల విద్యార్థుల, వస్తువుల కదిలికకు అవరోధం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

విద్యావంతులైన నిరుద్యోగులకు

బుక్‌స్టాల్ కాంట్రాక్టులు

దక్షిణ మధ్యరైల్వే నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21— బుక్ స్టాల్స్ లేని రైలు స్టేషనులలో బుక్‌స్టాల్ కాంట్రాక్టులు విద్యావంతులైన నిరుద్యోగులకు కేటాయించాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది.

విద్యావంతులైన నిరుద్యోగుల సహకార సంఘాలకు ఈ కాంట్రాక్టులు అప్పగిస్తానని దక్షిణ మధ్య రైల్వే ప్రకటన వస్తు తెలుస్తున్నది.

దక్షిణమధ్య రైల్వే మండలంలోని 17 స్టేషనులలో ఇటి బుక్‌స్టాల్ వెలకొల్పనున్నట్టు ప్రకటించారు.

మేఘాద్రికి వంతెన

రు 93 వేల వ్యయంతో 28 రోజులలో నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కళింగపట్టణం, ఆగస్టు 21— పెందుర్తి సమితికి చెందిన "పరవ" గ్రామంవద్ద మేఘాద్రిగడ్డపై నిర్మించిన వంతెనను జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎస్. ఆనంద మోన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ గడ్డికి అయిన ఖర్చును జిల్లాకు మంజూరు చేసిన జెమిఖిదారణ నిధులనుంచి భరించారు. ఈ మొత్తం ఖర్చులో అయిదు వేల నరవ గ్రామ ప్రజలు విరాళాల ద్వారా భరించారు.

పరిశు రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

పెందుర్తి సమితి అధ్యక్షులు శ్రీ పి. అప్పలనరసింహం, నరవ గ్రామాన్ని కలుపుతూ విశాఖపట్నం, పిల్లవరం బస్సు రూటును వేయవలసిన కోరారు.

శ్రీయుతులు పి.వి.రమణ, జి.వి.రమణ, వి. అప్పలనాయుడు ప్రభృతులు సభలో ప్రసంగించారు.

పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగానికి పట్టభద్రులు

విశాఖపట్నం, ఆగస్టు 21— గతనెల చివరిలో జరిగిన పోలీసు కానిస్టేబుల్స్ ఎంపికకు 60 మంది పట్టభద్రులు వచ్చారు.

విశాఖపట్నాన్ని పోలీసు పరిధిలో పిటీ చేయమన్న దృష్ట్యా అదనపు పోలీసు సిబ్బందిని తీసికుంటున్నట్టు తెలిసినది.

జిల్లా నగరాల వార్తలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

24 వ తేదీ "బంద్"

హైదరాబాద్, ఆగస్టు 21— ప్రముఖ చిత్రకారుడు నడ్మభూపత్ ఎం. ఎస్. హుస్సేన్ ఇటీవల "జడపదార్థాల నిర్మాణ వ్యాపర్లు చిత్రించే చిత్రకారుల సంఘం"కు ప్రారంభోత్సవం చేశారు.

విదేశాలలో వ్యాపర్లపై వేసే చిత్రకళకు "పాప్ ఆర్ట్" పేరిటమంచి గౌరవం వుందని, అలాంటి గౌరవం ఇక్కడిపుడు తెచ్చుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.

హైదరాబాద్ కళనచిత్ర కాజీ జ్ఞ సంఘం అధ్యక్షులు శ్రీ డి. పి. క్యాల్ సభకు అధ్యక్షత వహించారు. నగరంలోని లలితకళల కళాశాల అధ్యాపకుడు శ్రీ వయీద్ బిన్ మహ్మద్ తన ప్రసంగంలో ఆధునిక చిత్రకళా రోదణులను వివరించారు.

లలితకళల పెయింటింగ్ కళా అధిపతి శ్రీ విద్యాభూషణ్ ప్రసంగిస్తూ, లలిత కళలకు వున్న విలువ వ్యాపర్ల చిత్రీకరణకు కూడా వున్నదని అన్నారు.

సంఘం అధ్యక్షత్వం కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. ప్రసాద్ అతిథులను ఆహ్వానించారు.

అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఎనిమిదవ స్నాతకోత్సవం

ఈ నెల 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఎనిమిదవ స్నాతకోత్సవం రాజేంద్రనగర్‌లోని యూనివర్సిటీ ఆవరణలో జరుగుతుంది.

భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టరు జనరల్ డాక్టరు ఎం ఎస్. స్వామినాథన్ స్నాతకోపన్యాసం చేస్తారు.

డాక్టరు వై. ఆర్. రెడ్డి

సాంకేతిక విశ్వవిద్యాలయ అనుసంధానంలోని శిశు ఆరోగ్య సంస్థ సూపరింటెండెంటు డాక్టరు వై. ఆర్. రెడ్డి కేంద్ర ప్రసూతి, శిశు ఆరోగ్య సలహా సంఘం సభ్యులుగా నియమితులయ్యారు.

బంజారా యువకుల నిరాహార దీక్ష

తెలంగాణాలోని లంబాడీలు, ఎరుకుల వారి పరువ్యాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చే నిమిత్తం బంజారా యువకులు, విద్యార్థుల కేంద్ర కార్యాచరణ సంఘం లోని ముగ్గురు సభ్యులు నేటిమంచి ఇక్కడి పబ్లిక్ గార్డెన్స్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష ప్రారంభించారు.

లంబాడీ, ఎరుకుల కులాలను షెడ్యూలు జాతుల జాబితాలో చేర్చాలని ఆ కులాల వారు చాలాకాలంగా కోరుతున్నారు.

నిరాహారదీక్షలకు విద్యార్థి నాయకుడు శ్రీ జలీల్‌పాషా ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు డి. రవీందర్ నాయక్, టి. అమర్‌సింగ్, కె. గోర్యానాయక్‌లు నేటి నిరాహారదీక్షలో వున్నారు.

గుప్తధనం సమస్య

అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ రామచంద్రన్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 20— గుప్తధనాన్ని వెలికి తీయడానికి అధికారాలు కావాలన్న డి. ఎం. కె. ప్రభుత్వం కోర్కెలో 'ఏజాయితీని' అన్నా డి. ఎం. కె నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఎత్తిచూపారు.

ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ తమపైన, నాయకులపైన వచ్చిన అనేక అరోపణలను తప్పిపుచ్చుకోడానికి, ఓట్లు సంపాదించడానికి అధికారపార్టీ చేస్తున్న ప్రయత్నమని ఆయన అన్నారు.

గుప్తధనాన్ని వెలికితీయడానికి వంద రూపాయల నోట్లు రద్దు చేయాలనికోరడమా, ఈ సమస్యపై తనను డి. ఎం. కె. సమర్థిస్తుందా? అని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెసు పార్టీల విలీనీకరణ ప్రతిపాదనపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

బాపట్ల పెదనందిపాడు రోడు జలమయం

భారీ వర్షాల ఫలితంగా

బాపట్ల, ఆగస్టు 21— ఇక్కడికి 15 మైళ్ళదూరానవున్న బాపట్ల—పెదనందిపాడు రోడ్డుపై వర్షపునీరు నిలిచివున్నకారణాన ఆ రోడ్డుపై కడచిన రెండు రోజులుగా వివిధ వాహనాల రాకపోకలకు అంతరాయ మేర్పడింది. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

భారీ వర్షాలవల్ల మూలపాడు, ముదుకొండపాడు, కమతపాలెం గ్రామాలలో సుమారు మూడువేల ఎకరాలలో వేసిన వరి నాట్లు దెబ్బతిని పోయాయి. బాపట్ల జనసంఘ నాయకుడు డాక్టర్ వి. గురవారెడ్డి గుంటూరు కలెక్టరుకు పంపిన టెలిగ్రామ్‌లో వరాలవల్ల నాట్లన్ని నష్టంగురించి అందనవేసి నష్టపోయిన రైతులకు కావలసిన సహాయం అందచేయవలసిందని కోరారు.

ఆయన బాపట్ల తహసీల్దారుకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ఇక్కడికి 20 మైళ్ళ దూరానవున్న చీరాలలో సుమారు రెండు వేల ఎకరాలలో ఇరవై రోజుల క్రితం వరి పైర్లు వేయడం జరిగింది. వర్షాల వరితంగా సూఅర్ట్‌పురం ధావల్‌కు గండిపడడంతో వరిపైర్లు వేసిన ఆ పొలాలు మునిగిపోయాయి.

ప్రకాశం జిల్లా చీరాల తాలూకాలో గత రెండు వారాలుగా ఎడతెరిపి లేని భారీవర్షాలు పడుతున్నాయి.

ఒంగోలు సబ్ కలెక్టరు ఈ మున్నగు ప్రాంతాన్ని సందర్శించారు.

రాష్ట్రపతికి విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 20— అమరావతి మంత్రులు, ఉద్యోగుల (అక్రమ నివర్తన) బిల్లుకు అమోదముద్ర వేయవద్దని అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు రాష్ట్రపతి వి. వి. గిరికి విజ్ఞప్తిచేశారు. రాష్ట్రపతి, సుప్రీమ్‌కోర్టు అధికారాలు కుంచించడానికి ఆ బిల్లు ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

వర్తకా గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఈ విషయాన్ని చెప్పారు.

వియత్నాం పర్యవేక్షక సంఘంలో ఇరాన్

టెహరాన్, ఆగస్టు 21— వియత్నాంలోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో కెనడా స్థానంలో పని చేయడానికి ఇరాన్ అంగీకరించినట్టు ఇక్కడి విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఇరాన్, హంగరీ, పోలెండ్, ఇండోనేషియాలతో కలిసి పనిచేస్తుంది. యుద్ధవిరమణ ఒప్పందం పరిగా అమలు కావడంలేదని అరోపిస్తూ కెనడా తన పర్యవేక్షణాన్ని ఉపసంహరించుకున్నది.

శివపాలెం స్కీముకింద పని ఆగస్టు 28వ తేదీన కొయంబత్తూరు సమీపాన ప్రారంభంకానున్నట్టు మద్రాసు వార్త.

సంవత్సరాంతానికి బోనస్ కమిటీ నివేదిక

చెయిర్మన్ శ్రీ బి. కె. మదన్ వెల్లడి

బొంబాయి ఆగస్టు 21— బోనస్ సమీక్షసంఘం నివేదికను ఈ సంవత్సరాంతానికికాని, జనవరి ప్రారంభంలో కాని ప్రభుత్వానికి సమర్పించవచ్చునని చైర్మన్ శ్రీ బి. కె మదన్ నేడిక్కడ వెల్లడించారు.

నివేదిక పూర్తిచేయడంలో జాప్యానికి కారణాలను వివరిస్తూ, సంఘం సభ్యులలో ఒకరైన ఎ ఐ టి. యు సి ప్రధాన కార్యదర్శి సతీష్ లాండా మే 31 వ తేదీన విడుదల చేసిన ప్రకటనలో సంఘం సంప్రతింపులో ప్రతిష్టంభన ఏర్పడిందని ఆయన వివరించారు.

కేంద్ర కార్మిక శాఖ మంత్రి పలుసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికి, ఎ. ఐ. టి. యు. సి. సంఘంలో తమ ప్రతినిధిని నియమించడానికి నిరాకరించిందని ఆయన చెప్పారు.

ఈ విషయంలో ఎ ఐ టి. యు సి వైఖరిని ఒప్పించడంలో విఫలం చెందినందువల్ల సంప్రతింపులను కొనసాగించవలసిందిగా కేంద్ర కార్మికమంత్రి ఆగస్టు తొమ్మిదవ తేదీన వ్రాసిన లేఖలో మాలిందారని ఆయన వెల్లడించారు.

బషీర్ బాబా ప్రపంచ పర్యటన

హైదరాబాద్ ఆగస్టు 21— నాయకత్వ ప్రదానానికి శ్రీ బషీర్‌బాబా త్వరలో రెండవసారి ప్రపంచ పర్యటన ప్రారంభిస్తారు.

ఈ సంవత్సరం జనవరి, మార్చి నెలలో ఆఫ్రికా, అరబ్ దేశాలలో పర్యటించారు.

బొగ్గు పంపిణీకి సంస్థ ఏర్పాటు

రాజ్యసభలో మంత్రి శ్రీ హాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21— దేశంలో బొగ్గు ఎంపిక్రికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వలెనే ఒక సంస్థను వెలకొల్పడానికి అలోచిస్తున్నట్టు కేంద్ర ఉక్కు, గనుల వ్యవహారాల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న గనుల మాజీ యజమానులు సమస్యపరిహారం స్వీకరించేముందు కార్మికులకు చెల్లింపవలసిన బకాయిలు చెల్లించేటట్టు చేయడానికిగాను చట్టం ప్రవేశపెట్టగా అ బిల్లుపై గొడవ పైగా చర్చ జరిగింది. ఆ బిలు కు సమాధానమిస్తూ మంత్రి అలా అన్నారు

బొగ్గు వేగంగా రవాణా జరగడానికి అవసరమైన వ్యాగనను రైల్వేలకు సప్లయి చేయడానికి పీలుగా వ్యాగన్ల ఉత్పత్తి పెంచడానికి చర్యలు తైకొంటున్నట్టు తెలియజేశారు

శ్రీ కె. వి. గోపాలస్వామి

హైదరాబాద్, ఆగస్టు 21— ఆంధ్రప్రదేశ్ వాణ్య సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. వి. గోపాలస్వామి ఎన్నికైనారు.

కొత్త ఇంగ్లీషు పుస్తకం

వాల్మీకి పాత్ర చిత్రణ

సాంప్రదాయిక దోరణిలో వ్రాసిన, శ్రీ వి. సీతారామయ్య రచించిన "వాల్మీకి రామాయణ"దక్కువ పరిశీలనాత్మక గ్రంథం. దీనిలో వాల్మీకి కవితా సౌందర్యంపై రచించిన అధ్యాయం చాలా ప్రశంసనీయమైనది. అయితే, రామాయణంలోని ముఖ్యపాత్రల చిత్రణ గురించి, కొన్ని ముఖ్య ఘట్టాలను గురించి ఆయన వ్రాసిన భాగాలు అంతి సంతృప్తికరంగా లేవు.

విమర్శా దృష్టితోను, అధునాతన దృష్టితోను చూసేవారికి రాముడు "పురుషోత్తముడు"గా కనబడుతుంది. రామునిలో ఉంటె ధరణులలో ఎక్కువ ఉదాత్తత కనబడుతుంది. లక్ష్మణుడు రామునికంటె సత్పరిత్రుడుగా కనబడితాడు. అందరిలోకి మహోన్నతురాలు సీత. ఆమె మూర్తీభవించిన సౌందర్యం, ఆమె మౌగ్ధ్యం, లావణ్యం, నిర్మలత, విశ్వాసత్వం, ఉదాత్తత, జీవన మంతల్ని లోతుగా చుకుంటాయి. ఉత్తమ మానవత్వానికి ప్రతీక రాముడు కాదు, సీత.

"సీత అబలకాదు, నిస్సహాయకాదు. ఆమె అన్నిటికి అణగిమణగి పడివుండే వ్యక్తికాదు" అని శ్రీ సీతారామయ్య వ్రాసినది సాధారణంగా సీతను గురించి ప్రచారంలో వున్న సంప్రదాయ దోరణి అభిప్రాయాలకు విరుద్ధమైనదే, అయితే, ఆయన సీతను గురించి వెల్లడించిన అభిప్రాయాలు ఆమెకు కొంత న్యాయాన్ని మాత్రమే చేస్తున్నాయి, పూర్తి న్యాయాన్ని కాదు.

ఏది ఏమైనా, సంప్రదాయం పరిధిలో, పరిమితులలో వున్నంతవరకు శ్రీ సీతారామయ్య గ్రంథం మంచి విమర్శాత్మక గ్రంథం. సాహిత్య అకాడెమి (రవీంద్రభవన్, న్యూఢిల్లీ-1) ప్రచురించిన ఈ గ్రంథం వెల ఎనిమిది రూపాయలు. ఇది ఏమంత పెద్ద దర కాదు.

జనవాక్యం

చేనేతసంఘాల సిబ్బంది వేతనాలు

ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులు తమ జీవనవృత్తికి సరిపోను వేతనాలు లేక చాల బాధపడుతున్నారు. వీరికి ఎంతో బాధ్యతతో కూడిన పనులు వుంటాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి ఉత్తర్వు ప్రకారం వీరికి కనీస వేతనాలను ఇవ్వడానికి చాల సహకార సంఘాలవారు జాప్యంచేస్తున్నారు. ఇది అన్యాయం.

వెంటనే చేనేత సహకార సంఘాల పాలకవర్గాలవారు తమ సొసైటీలలోని సిబ్బందికి ప్రభుత్వం ఉత్తర్వు ప్రకారం రిజిస్ట్రారు ఆర్డరు ప్రకారం కనీస జీతాలను బోనస్‌లను ఇవ్వవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

రామనాథం జగన్మోహనరావు,
ప్రెసిడెంటు, ఆంధ్రప్రదేశ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయీస్ యూనియన్, భట్టిప్రోలు, గుంటూరు జిల్లా.

విజయవాడలో నీటి కుళాయిలు

విజయవాడ ఉడ్ పేట బర్రిపోర్టులో వున్న మునిసిపల్ నంపుకు తరచు లేనందున రాత్రిపూట చాల నీరు వృథాగా పోతున్నది.

ఈ నంపుకు వాడకం మురికినీరు పోవడానికి కాల్వలేదు అందుచేత ఆ మురికి నీరంతా రోడ్డుమీద నిలిచి ఇక్కడి నివాసులకు దుర్వారంగా వుంటున్నది.

మురికి నీటికి త్రాగునీటికి కనెక్షన్ ఇచ్చి, ఈ నంపుకు తరచు తగిలించి, ఇక్కడి ముదుగుడు రావ్ వంటి దోమల బారినుంచి ఈ చుట్టుపక్కల వున్న ప్రజలను రక్షించవలసిందిగా కోరుతున్నాను.

ఇ. క్రిష్ణారావు,
మొగల్ రాజపురంరోడ్డు, విజయవాడ-10.

రాశిఫలం

22-8-1973 బుధవారం

శ్రీ ప్రమాదీచ శ్రావణ బహుళ నవమి బుధవారం, రోహిణీ నక్షత్రం. ప్రయాణేతర కృత్యాలకు అనుకూలమయిన రోజు

మేషం: డబ్బు ఆదాయం స్థిరంగా వుంటుంది. శ్రమ ఎక్కువ. బంధుమిత్రులతో కాలం చాలా పోయిగా గడుస్తుంది. వృత్తి వ్యాపారాలను శ్రద్ధతో పెంపుచేసుకొంటారు.

వృషభం: కుటుంబపరమైన కొన్ని కుటుంబపు చిక్కులు తీర్మానమవుతాయి. రూపులు మొదలయినవి సంపాదించుకొంటారు. బంధువులతో మంచిలోజనం చేస్తారు. పిల్లలను గురించి డబ్బు ఖర్చుపెడతారు.

మిథునం: ఇతి కార్యాలు జరుగుతాయి. ఉద్యోగంలో అదాయం. హోదా పెరిగే సూచనలు తెలుస్తవి. మధ్యాహ్నం తరువాత ఉపయోగంలేని ప్రయాణాలు చేస్తారు అశాంతి.

కర్కాటకం: గొంతులో డబ్బు సంపాదిస్తారు. పాటి సంఘంలో గౌరవం పొందుతారు. వియమం కొనం లాభాలను, మనుష్యులను వదలకొంటారు. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి.

సింహం: ప్రతిష్ఠ ముఖ్యంగా కాపిస్తాడు మిమ్మలను కింద పడదినవారికి తగిన సమాధానం చెబుతారు. డబ్బు బాగా సంపాదిస్తారు. నగలు మొదలయినవి కొంటారు.

కన్య: అంతు తెలియకుండా డబ్బుల బాధ్యతలు పైన పెట్టుకుంటారు. అందువల్ల శ్రమ పడతారు. కుటుంబంలో సంతోష కార్యాలు జరుగుతాయి.

తుల: నిర్ణయించుకున్న పనులుకావు. అప్రయత్నాలు ఎక్కువ. వృత్తి వ్యాపారాలలో తీరాలా వ్యతిరేకత ఎక్కువ. ఎద

ఆంధ్రప్రదేశ్ పోలీసు

నెం. 295/ఎస్1/73 తేదీ 10-8-1973

ఆంధ్రప్రదేశ్ పోలీసు సబ్ ఆర్డినేట్ సర్వీసులో రూ. 150-10-300 వేతనం స్కేలుపై పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు (సివిల్) పదవులకు వేరుగా రిక్రూట్ చేసుకొనడానికి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు తమ దరఖాస్తులను సమీపంలోని పోలీసు సూపరింటెండెంటు కార్యాలయానికిగాని, లేక హైదరాబాదులోని లా అండ్ ఆర్డర్-1 డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికిగాని 15-9-1973 వ తేదీలోగా అందేటట్టు పంపుకోవలెను.

ఈ క్రింద వివరించబడిన 150 ఉద్యోగ ఖాళీలు వున్నవి.

(1)	ఈస్ట్‌జోన్ రేంజి	15	(ఓ.సి.	10	బి.సి.	3	ఎస్.సి.	1	ఎస్.టి.	1)
(2)	సెంట్రల్ రేంజి	25	("	15	"	6	"	3	"	1)
(3)	నల్గొండ రేంజి	20	("	10	"	5	"	4	"	1)
(4)	హైదరాబాద్ రేంజి	30	("	17	"	7	"	5	"	1)
(5)	వరంగల్లు రేంజి	20	("	10	"	6	"	3	"	1)
(6)	సిటీ రేంజి	40	("	22	"	10	"	7	"	1)

2. ఒక అభ్యర్థి ఈ క్రింది షరతులను సంతృప్తిపరచకలిగి వుండాలి.

ఎ. అతను ఒక భారతీయుడై వుండాలి.

బి. అతను దేశంలో ఏ యూనివర్సిటీనుండిగాని లేక ఒక సెంట్రల్ యాక్టు, ప్రొవిన్షియల్ యాక్టు లేక స్టేట్ యాక్టుక్రింద ఇన్‌కార్పొరేట్ చేయుండిన విద్యాసంస్థ నుండిగాని డిగ్రీ తీసుకొనివుండాలి. లేదా యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ గురించిన సంస్థల నుండిగాని పట్టా తీసుకొనివుండాలి. లేక సమతరతుల్యమైన విద్యార్హత పొందివుండాలి. లేక అభ్యర్థి షెడ్యూల్డ్‌కులాలు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తి అయితే అతను ఏ యూనివర్సిటికి చెందిన పి. యు. సి. పరీక్షలోనైనా ఉత్తీర్ణుడై వుండవలెను. లేదా రాష్ట్రంలో సమర్థవంతమైన సంస్థ నిర్వహించే ఇంటర్‌మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణుడు కావడం గాని లేక రాష్ట్ర ప్రభుత్వంచేత గుర్తింపబడిన ఆ మాదిరి ఇతర విద్యార్హత గాని కలిగివుండవలెను.

సి. అభ్యర్థి వయసు 1-7-1973 వ తేదీ నాటికి 20 సంవత్సరాలు నిండివుండాలి, 28 సంవత్సరాలకు పైబడి వుండరాదు.

నోట్ : పైనుకటబడిన తరగతులకు చెందిన అభ్యర్థులలో, షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలకు చెందిన వారికి లేక ఎజెన్సీ ప్రాంతంలోని అసమ జాతులకు చెందిన వారికి గరిష్ఠ వయో పరిమితిని సమంగా 5 సంవత్సరాలకు పెంచడం జరుగుతుంది.

డి.) అతను 166.5 సి. ఎం. (5'-5½")లకు తగ్గని ఎత్తుకలిగి, అతని ఛాతీ చుట్టుకొలత 86.30 సి. ఎం. (34"), గాలి పీల్చినపుడు గరిష్ఠ చుట్టుకొలత 5.00 సి ఎం. 2") కలిగి వుండవలెను.

(ఇ.) అతను దృఢమైన ఆరోగ్యమునుండి శరీర సౌష్ఠవం, మంచి అలవాటు శరీరంలో ఎలాంటి లోపం లేకుండాను, లేక ప్రభుత్వ సర్వీసుకు అనర్హమైన ఏ రకమైన తనం లేకుండాను వుండవలెను.

(ఎ) దరఖాస్తుపారంను జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు నుండిగాని, లేక హైదరాబాదు పోలీసు కమిషనర్ కార్యాలయంలోని లా అండ్ ఆర్డర్, పోలీసు డిప్యూటీ కమిషనర్ వద్దనుండికాని పొందవచ్చును.

అభ్యర్థులలో ఎవరైనా హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు చెందినవారైతే వారు తగు పోస్టేజి అంటించబడిన స్వంత చిరునామాగల కవరును జతపరుస్తూ వ్రాతం కోసం ఒక ఉత్తరం వ్రాయవలెను. ఆ విధంగా స్వంత చిరునామా కవరు జతపరచని ఏ ఉత్తరాన్ని దృష్టిలో కి తీసుకొనడం జరగదు.

(సం) జె. ఎస్. సాల్దానా,
ఫర్. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్.

ఆంధ్రజ్యోతి వచిత్ర వారపత్రిక చదవండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ

కన్‌స్ట్రక్షన్ సర్కిల్: గోదావరి బ్యారేజ్ ప్రాజెక్టు, ధవళేశ్వరం.

టెండరు ప్రకటన నెం. 1/73-74

క్రింద వివరించిన వస్తువులను సప్లయిచేయుటకు గౌరవనీయమైన సంస్థల నుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. సం.	టెండరు నెంబరు మరియు టెండరు పారంపై వివరణ	పరిమాణము	టెండరు పారం వెల	టెండరు పారం అమ్మే తేదీ (రోజు మరియు సమయము)	టెండరు తెరిచే తేదీ	టెండరు స్వీకరించుటకు ఆఖరి తేదీ
1	2	3	4	5	6	7
1.	జి. యస్. 226 62 స్పెసిఫికేషన్లకు 5.5 నుండి 13 మీటర్ల పొడవుగల తేలిక ఉక్కు తీగలచుట్టలు (ఎ) 40 మి.మీ డియా. (బి) 28 మి మీ. డియా (సి) 18 మి మీ. డియా. (డి) 16 మి మీ. డియా	10 టన్నులు 15 టన్నులు 33 టన్నులు 282 టన్నులు	15 300/-	రు. 10.30	ఒక మాసం	27.9.73

1. టెండరు డాక్యుమెంట్లకు నిర్దేశించిన రుసుముతోపాటు వాటి దరఖాస్తులను ది. 7.9.73 తేదీ సాయంత్రం 4.00 గంటలవరకు స్వీకరించబడును టెండరు షెడ్యూళ్ళు ది. 9.9.73 తేదీనుండి జారీ చేయబడును,

2. టెండర్లు క్రింది పంతకము దారువిచే పైన తెల్పిన స్టేట్‌మెంట్‌లోని 7 వ కాలంలో సూచించిన తేదీ సాయంత్రం 4.30 గంటలకు తెరవబడును. టెండరు డాక్యుమెంట్లను పనయి చేయుటకు నిర్దేశించిన తేదీలో క్రింది పంతకందారుని కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయు ఏ రోజైనను పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు రుసుము మొత్తాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గోదావరి బ్యారేజ్ మెకానికల్ డివిజన్, ధవళేశ్వరం పేర రాజమండ్రిలోని ఇన్వెస్టుమెంట్ బ్రాంచి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు డిమాండ్ డ్రాఫ్ పంపవలెను.

3. డిమాండ్ డ్రాఫ్టుద్వారా టెండరు డాక్యుమెంట్ల రుసుముతోపాటు అడవంగా రూ. 5/- మొత్తంతో పాటు దరఖాస్తులు పంపిన దరఖాస్తుదారులకు మాత్రం టెండరు డాక్యుమెంట్లను పంపడం జరుగుతుంది. ఇతరులకు ఆ విధంగా పంపడం వుండదు. పోస్టు రిటర్నుల్లో ఎలాంటి నష్టం వాటిల్లిన లేక ఆలస్యం జరిగిన కారణానికు బాధ్యతవుండదు టెండరు డాక్యుమెంటుకోసం చెల్లించే రుసుము మొత్తమును వాపసు ఇవ్వడం జరుగదు టెండరు డాక్యుమెంటు పనయి చేయకపోయిన వాటికి లేక టెండరును అడ్మినిస్ట్రేటివ్ కారణాలవల్ల రద్దుచేసిన వాటికిమాత్రం వాటి రుసుము మొత్తమును చెల్లింపరాదన్న నియమం పర్తించబడు.

(సం) ఆర్. సి. రావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్. పి. డబ్ల్యు. డి.
కన్‌స్ట్రక్షన్ సర్కిల్, గోదావరి బారేజ్ ప్రాజెక్టు ధవళేశ్వరం.

ధరల పెరుగుదల వ్యతిరేక ప్రదర్శనలు

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీన

న్యూఢిల్లీ, ఆగస్టు 20— ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, ఊరేగింపులు, నిరసన సమావేశాలు సెప్టెంబర్ ఆరవ తేదీన జరపాలని ట్రేడ్ యూనియన్ జాతీయ కౌన్సిల్ పేరు గ్రామకవర్గాలవారికి విజ్ఞప్తి చేసింది.

అక్రమ లాభార్జనపరులు, బ్లాక్ మార్కెటీర్లు, అక్రమ నిల్వదారులు సమాజాన్ని తమ స్వార్థానికి వినియోగించుకొనడం దుస్సాధ్యంచేసే వాతావరణాన్ని నెలకొల్పడానికి ఈ దినం పాటిస్తారని ఐ. ఎన్. టి. యు. సి. ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఆహారధాన్యాల దోకు వ్యాపారం స్వాధీనం తర్వాతనే వీరు హర్షం వెలిబుచ్చారు.

తంతి - తపాల శాఖ

1973 మే నెల 7 వ 9 వ తేదీలలో ప్రచురితమైన అధ్వర్టయిజ్‌మెంటు దృష్ట్యా టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్ల క్యాడర్‌కు అభ్యర్థుల సెలెక్షను జరగు చేయబడినది. సెలక్టు కాబడిన అభ్యర్థులకు వారి సెలెక్షన్ల గురించి తెలియచేయడం జరుగుతుంది.

డిస్ట్రిక్టు మేనేజరు-టెలిఫోన్సు,
హైదరాబాద్-500033

davp 711(75)/73

సి.పి.డబ్ల్యు.డి., హైదరాబాదు

హైదరాబాదు — బ్యారిక్సులు మరియు నివాసేతర నివాస - S. H. ఉద్యానవనపు పనికి — లాన్‌లు మరియు హెడ్జెస్ పనుల కార్యక్రమాలకు రాష్ట్రపతి తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. 1, సెంట్రల్ పి. డబ్ల్యు. డి. నెం. 3.4.550, వజీర్ మంజిల్, హైదరాబాదు — 500029 వారిచే ది. 31-8-73 తేదీ మ॥ 3.00 గం॥ వరకు సీలువేసిన అయిటం రేటు టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రూ॥ 28,362/-లు. టెండరు పారములకు రూ 5/- చెల్లించి ది. 30-8-73 తేదీ వరకు పొందవచ్చును. వివరములకు ది. 15-8-73 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును

Davp 6: 5 (565)/73

1972 వ సంవత్సరంలో హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులకు ఇవ్వబడిన

పబ్లిక్ నోటీసు

1972వ సంవత్సరపు 12వ నెంబరు ఎలెక్షన్ పిటిషన్ దృష్ట్యా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశం ప్రకారం (శ్రీ పి. వి. రంగారావు ప్రత్యర్థి శ్రీ వి. రామారావు తదితరులు) హైదరాబాదు పట్టభద్రుల నియోజక వర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికలలో పోటీ అయిన అట్లు తిరిగి లెక్కింపు 4.9.1973 (మంగళవారం) ఉదయం 9.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గం॥వరకు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చెందిన వార్గవకోర్టుహాలులో జరగనుంది.

పైన పేర్కొన్న స్థలంలో ఆ తేదీన ఆ సమయంలో పైఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థులుగాని, లేక ఎన్నికల చట్టంలో పేర్కొన్న ఉత్తర్వుల ప్రకారం వారి ఏజెంట్లుగాని హాజరుకావాలని కోరడమైనది. అభ్యర్థులకు ఈ విషయం గురించి వ్యక్తిగతంగా తెలియజేయడానికై లోగడ సేకరించబడినవారి చిరునామాలకు విడిగా పంపడం జరుగుతున్నది.

స్థలము: పైరకాబాద్, హైదరాబాదు
తేదీ. 14-8-1973.

పి.ఎ. టు కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా. అండ్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ హైదరాబాదు. గ్రాడ్యుయేట్స్ కౌన్సిల్ కాన్‌స్టిట్యూయన్సీ.

వర్గీకృత ప్రకటనలు

ఎడ్యుకేషనల్

వైద్య పిడ్వాన్స్ పరీక్షలు

ఏ పరీక్షలు అక్టోబరు 24 నుండి 29 వరకు జరుగును. దరఖాస్తు ఫీలతో, గురుకుల పట్టికలకు 1డు. ఎం.హెచ్.ద్వారానుంచాలి. ఫీజులు చెల్లించుటకు ఆఖరుతేదీ ది.15.9.73 పసుపులేటి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాయుర్వేద పరిషత్, విజయవాడ-3.

పోలీసు పోయినది

పాండువ్వ గ్రామం శ్రీ శ్రీమంతుల వెంకటస్వామి జీపుకి నీలా పట్టా నెం. 163 14600 పోయినది. డూప్లికేట్ పట్టా జారీ చేయుటలో ఎవరికైన అభ్యంతరాలున్నచో నేటి నుండి నెల రోజులలో డివిజనల్ మేనేజర్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నంవారికి తెలుప కోరడమైనది.

కోరమాండల్ ఉద్యోగుల బైఠాయింపు సమ్మె

విశాఖపట్నం, ఆగస్టు 20— కోరమాండల్ ఎరువుల కర్మాగారంలో వి నాన్-సూపరింటెండెంట్ కేటగిరీ వాంకేతిక సిబ్బంది, ఇతర ఉద్యోగులు శుక్రవారంలో ఒప్పందం పాత్యం కావడం వల్ల బైఠాయింపు సమ్మె ప్రారంభించారు. ప్యాక్టరీ ఆవరణ విడిచి వెళ్ళలేదు.

రెండవ షిఫ్టు ఉద్యోగులు పనిలోకి వచ్చిన తరువాత సమ్మె చేస్తున్నవారిలో చేరారు.

వీరు పాలకవర్గ భవనాలను ఘెరావ్ చేశారు అయితే, పాలనా సిబ్బందిని ఇళ్ళకు వెళ్ళకుండా నిరోధించలేదు.

బియ్యం, పప్పులు, సిమెంటు సప్లయికి విస్తృతపు ఏర్పాట్లు

ఒంగోలు జిల్లా కలెక్టర్ కృషి

ఒంగోలు, ఆగస్టు 21—కలెక్టరీ పెట్టిన 48 గంటలలో దరఖాస్తుదారుకు కోటా లభిస్తుంది. 48 గంటలలో పర్మిట్ రాకపోతే నేరుగా కలెక్టరును కలుసుకోవచ్చు.

వివాహ మహోత్సవాలకు, ఇతర కార్యక్రమాలకు ప్రత్యేక దరఖాస్తులు పర్మిట్లు జారీ చేయడానికికూడా ఏర్పాట్లు చేశారు.

ఈ ఏర్పాట్లవల్ల, ఇటీవల సిమెంటు వ్యాపారస్థుల గిడ్డంగులపై హఠాత్తుగా దాడులు జరపడంవల్ల జిల్లాలో సిమెంటు బ్లాక్ మార్కెట్ రేటు నెమ్మదించడానికి తగ్గిపోయింది.

జిల్లాలో లక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కూడా కలెక్టర్ ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నారు. నిన్న ఒంగోలువద్ద గవర్నర్ పలహోదారు శ్రీ పరీన్ కంబుస్థానాన్ని చేసిన పారిశ్రామిక వాణిక జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమంలో భాగం.

తమిళనాడులో కల్లు నిషేధం

రిట్ పిటిషన్స్ సుప్రీంకోర్టుచే కొట్టివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 20— రాష్ట్రంలో కల్లు అమ్మకాన్ని నిషేధిస్తూ, తమిళనాడు ప్రభుత్వం జారీచేసిన ప్రకటనను సవాలు చేస్తూ దాఖలుచేసిన రిట్ పిటిషన్లను సుప్రీంకోర్టు వేడు కొట్టివేసింది.

ఈ పిటిషన్లను కల్లు గీతవనివారు వివిధ యోగదారులు, కాంట్రాక్టర్లు వేశారు.

కల్లు పేదవారి పానీయమని, ఆరోగ్యానికి హాని కలిగించని పానీయమని, ఇది దొరకకపోతే సామాన్యులు మరింత మత్తు పానీయాలకు అలవాటుపడతారని పిటిషనర్లు వాదించారు.

చిన్నతనంలోనే వృద్ధాప్యం

ఒంగోలుజిల్లా గ్రామంలో మంచినీటిలో ఫ్లోరిన్‌వల్ల

ఒంగోలు, ఆగస్టు 21— హఠాత్తుగా కేశములు తెల్లబడి, అకాలంలో వృద్ధాప్యం సంప్రాప్తిస్తున్నది. వృద్ధులు కావడమే కాకుండా పంటిస్థానంలేనివారుగా కూడా తయారౌతున్నారు.

ప్రకాశం జిల్లాలోని గుండ్ల సముద్రానికి మొన్న సాయంత్రం గవర్నర్ పలహోదారు శ్రీ హెచ్. పి. పరీన్ వచ్చినప్పుడు స్థానిక కానవచ్చుడు ఈ విషయం తెలియజేశారు.

కానవచ్చుడు శ్రీ నారాయణస్వామి శ్రీ పరీన్‌తో మాట్లాడుతూ, ఈ మాదు దరల పెరుగుదలవల్ల అందోళనతోగాని, ఎనిదమైన వ్యాధితోగాని కాదని, ఇక్కడ మంచినీటిలో ఫ్లోరిన్ ఎక్కువగా వుండడమే కారణమని తెలియజేశారు. యువకులే వృద్ధులుగా మారిన కొంతమందిని అయన శ్రీ పరీన్‌కు చూపించారు.

ఇది చాలా ముఖ్యమైన సమస్యయని అంగీకరించి, మంచినీటి బావులన్నిటిలోని నీటిని పరీక్షించి, ఫ్లోరిన్ ఎక్కువగావున్న బావులను పూడ్చివేయించవలసిందిగా కలెక్టర్‌ను శ్రీ పరీన్ ఆదేశించారు. కొత్త బావులను త్రవ్వించాలన్నారు.

గుండ్ల సముద్రం కాలనీలో 63 ఇళ్ళు వున్నాయి.

1000 మంది వైద్య విద్యార్థుల సమ్మె

పూనా, ఆగస్టు 21—రెసిడెంట్ డాక్టర్ల సమ్మెకు సమర్థనగా నిరవధిక సమ్మె చేయాలని తమ కార్యాచరణ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు నిరంచి బి. జె. మెడికల్ కాలేజీకి చెందిన 1000 మందికిపైగా విద్యార్థులు నిన్న తరగతులకు హాజరుకాలేదు.

ఇదిఇలావుండగా కోర్టు ఉత్తర్వు మేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో వుంటున్న 145 మంది రెసిడెంట్ డాక్టర్లు నిన్న తమ రూములకు వెళ్ళారు. సమ్మె చేస్తున్నందుకు ప్రభుత్వం వీరిని గదులనుంచి మొన్న ఖాళీచేయించింది. ప్రభుత్వ ఉత్తర్వు విడుదల చేస్తూ కోర్టు నిన్న రాత్రి ఉత్తర్వు ఇచ్చింది.

సమ్మె చేస్తున్న డాక్టర్లవల్ల పనిచేస్తున్న కూడా తమ సానుభూతి వ్యక్తం చేశారు.

ఆర్. టి. సి. సూపర్‌వైజర్లు

24 వ తేదీ సమ్మెలో పాల్గొనబోరని ప్రకటన

విజయవాడ, ఆగస్టు 21— ఆర్.టి.సి సూపర్‌వైజర్ల సంఘం ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు శ్రీ డి. మదన్మోహనరావు శ్రీ పి. శౌరయ్య సంయుక్త ప్రకటనచేస్తూ ఆర్. టి. సి. కార్మికులు 24వ తేదీన చేయదలచిన సమ్మె రాజకీయోద్దేశాలతో కూడుకొన్నట్లు భావించుటచేత సూపర్‌వైజర్ల సంఘం ప్రస్తుతం వున్న ఏ రాజకీయ పార్టీలకు అనుబంధ సంస్థకాదు కనుక ఆర్. టి. సి. సూపర్‌వైజర్లు 24వ తేదీన జరుగుతున్న సమ్మెలో పాల్గొనవలని తెలియజేశారు.

సూపర్‌వైజర్లు యథాప్రకారం తమ విధులకు హాజరుకావలసినదిగా వారు ఉద్బోధ చేశారు.

విశాఖపట్నం బరోడా బ్యాంకిశాఖలో పని స్తంభన

ఉద్యోగుల సమ్మె ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 21.బరోడాబ్యాంకి ఉద్యోగుల కేంద్ర సంఘం. ఉద్యోగుల కోర్కెల గురించి యాజమాన్యంపై వత్తిడి తీసుకొని రావడానికి బ్యాంకి పనిచేసే సమయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమ్మె చేయాలని దేశంలోని బ్యాంకి శాఖల ఉద్యోగులకు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇక్కడి బరోడా బ్యాంకిశాఖ ఉద్యోగులు నిన్న పనులకు హాజరుకాకపోవడంతో బ్యాంకి లావాదేవీలు స్తంభించి పోయాయి.

ఉద్యోగుల వివిధ కోర్కెల గురించి సంప్రతింపులు జరపాలని యూనియన్ సమన్వయ సంఘం యాజమాన్యాన్ని గత ఏప్రిల్ నెల నుంచి కోరుతున్నది. దీనికి యాజమాన్యం అంగీకరించకపోవడం లేదు.

బరోడా బ్యాంకి శాఖలలోని ఉద్యోగులు అందరు వచ్చే నెల నాల్గవ తేదీన ఒక రోజు సమ్మె చేస్తారని స్థానిక యూనియన్ కార్యదర్శి శ్రీ వై. రామచంద్రరావు తెలియజేశారు.

హుజూరు గుమాస్తా అరెస్టు

ఇక్కడి బర్మా శరణార్థుల పైనలాపీ పరు ఆఫీసులో హుజూర్ గుమాస్తాగా పని చేస్తున్న ఎ. అప్పలనరసయ్యను వాల్తేరులోని అవినీతి నిరోధక శాఖ డి. ఎస్. పి. శ్రీ వి. రామచంద్రయ్య తమ సిబ్బంది తోడ్పాటుతో ఈ నెల 18న పంపన్ని అవినీతి అరోపణపై అరెస్టు చేశారు.

హుజూరు గుమాస్తా అప్పల నరసయ్య ఒక బర్మా శరణార్థి ఋణం పొందేటట్టు చూడడానికి అతని వద్దనుంచి వందరూపాయలు మొత్తం లంచం తీసుకొంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్న తరువాత ఆ గుమాస్తాను జైలుపాలు చేయడం జరిగింది.

నెల్లూరులో గ్రంథావిష్కరణ

నెల్లూరు, ఆగస్టు 21—జిల్లా ప్రముఖులు, రాజకీయ వ్యక్తుల జీవిత చరిత్ర పుస్తకాన్ని శ్రీ అజాజ్ ప్రచురించగా జిల్లా కలెక్టరు శ్రీ హెచ్. కె. దాబు ఇటీవల ఇక్కడ జరిగిన సమావేశంలో దానిని ఆవిష్కరించారు.

శ్రీ అల్లూరు రామిరెడ్డికి శ్రీ అజాజ్ దీనిని అంకితం ఇచ్చారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కాంతారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు

స్టేట్ బ్యాంకి ఏజెంటు శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఐదవ ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టుచేర్చడానికి యత్నం

నెల్లూరు జిల్లా పరిషత్‌కు శ్రీ పరీన్ హామీ

నెల్లూరు ఆగస్టు 21—ఇక్కడికి అరు కిలోమీటర్ల దూరంలో వున్న కలివలపాలెం వద్ద 80 వేల రూపాయల వ్యయం అయిన మంచి నీటి వసతులు వసతికాకి గవర్నరు పలహోదారు శ్రీ హెచ్. పి. పరీన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ ప్రజలు 40 వేల రూపాయలు వసూలుచేసి కరవు నివారణ నిధి నుంచి 40 వేల రూపాయలు గ్రాంటుగా పంపాయిందారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ పరీన్ ప్రజల కృషిని అభినందించారు. ప్రతిపని చేయడానికి ప్రభుత్వానికి సాధ్యంకాదని కలివలపాలెం గ్రామ ప్రజలను ఆదర్శంగా తీసుకోవాలని అయన అన్నారు.

నిన్న మధ్యాహ్నం శ్రీ పరీన్ ఈగ్రామం వచ్చినప్పుడు ప్రజలు అయనకు ఘన స్వాగతం ఇచ్చారు.

దళారీలు లేకుండగా ఈ గ్రామస్థులు సుమారు మైలున్నర దూరంనుంచి బండ్ల మీద మంచినీరు తెచ్చుకుంటున్నారు.

మాజీ రాష్ట్రమంత్రి శ్రీ అనం వెంకట రెడ్డి స్వాగతం చెప్పారు.

పైపులు వేయడానికి కలెక్టర్ శ్రీ హెచ్. కె. దాబు 20 వేలరూపాయలు ఇచ్చారు.

సైకిల్ రిక్షాల పంపిణీ

పింగళరాయకొండవద్ద శ్రీ పరీన్ నిన్న ఉదయం 8 సైకిల్ రిక్షాలను పంచిపెట్టారు. సైకిల్ రిక్షాలు పొందిన వారిలో అంగవైకల్యం పొందిన శ్రీ వి కోటయ్య కూడా వున్నారు. ఈయనకు ప్రత్యేకంగా రిక్షా చేయించారు.

కృష్ణపట్నం ఓడరేవును అభివృద్ధి చేయాలని నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి గవర్నరు పలహోదారు శ్రీ పరీన్‌కు నిన్న ఒక మెమొరాండం సమర్పించారు.

సమితి నివేదికలు క్షుండం నివేదిస్తే ఈ సమస్యపై వ్యతిరేకంగా వుండ శ్రీ పరీన్ వెల్లడించారు. అయితే ఈ విషయంలో తన శక్తికొలదీ చేస్తానని వాగ్దానం చేశారు.

కృష్ణపట్నం ఓడరేవు రాష్ట్రంలో ఓడరేవు. కాకినాడ తరువాత పనుల విద్దమైన ఓడరేవు. కంట్లేడునది ఇక్కడ సముద్రంలో కలుస్తుంది. ఈ రేవును అభివృద్ధి చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఆందోళన చేస్తున్నారు.

మైసూరు రేవుల శాఖ సంచాలకుడు అధ్యక్షుడు బ్రిగేడియర్ నూరుళ్ళ గత ఏప్రిల్ నెలలో కృష్ణపట్నం సందర్శించారు. తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేయడానికి మంచి అవకాశాలున్న రేవు అని అయన వర్ణించారు.

శ్రీ పరీన్ నిన్న రేవుప్రాంతాన్ని సందర్శించారు. అధికారులతో రేవు విషయం గురించి వివరమైన చర్చలు జరిపారు.

అంతకుముందు శ్రీ పరీన్ కావలివద్ద హరిజనులకు ఇళ్ళస్థలాలకు పట్టాలు, ఇల హీన వర్గాలకు సైకిళ్ళు పంచిపెట్టారు.

సోమశిల ప్రాజెక్టు ప్రాంతం సందర్శన

నిన్న సాయంత్రం శ్రీ పరీన్ నిర్మితమవుతున్న సోమశిల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. అధికారులతో చర్చలు జరిపారు. 33.5 కోట్ల రూపాయల వ్యయం కాగల రెండు దశల సోమశిల ప్రాజెక్టును అయిదవ ప్రణాళికలో చేర్చే సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొస్తానని అయన జిల్లా పరిషత్తు సభ్యులకు హామీ యిచ్చారు. కనీసం ప్రాజెక్టు మొదటి దశనైనా అయిదవ ప్రణాళికలో చేపట్టాలన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.



నోటీసు

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్ రాఫిల్

25-3-1973 తేదీన నిర్ణయించబడిన పై రాఫిల్ డ్రా తేదీని అనివార్య కారణాలవల్ల **31-3-1974** వరకు వాయిదా వేయడమైనది.

25-3 73 డ్రా తేదీకి ఉద్దేశింపబడిన అన్ని టికెట్లు ది **31-3-1974** న జరిగే డ్రాకు చెలుబడి జరుగును

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్
రాఫిల్ కమిటీ.

నేడే చూడండి!

ఏవి.యమ్. ప్రొడక్షన్స్
పుట్టినిల్లు మెట్టినిల్లు
మహన్నతమైన ఉత్తమ కుటుంబ చిత్రం
AVM PRODUCTIONS
విజయవాడలో

రేపే విడుదల!
ఉదయం ఆటతో
విజయవాడ: నవరంగ్ (A/C)
రాజమండ్రి: శ్యామలా
రజితోత్సవాలు జరుపుకున్న మ్యూజికల్ హిట్!



సుబోధ్ ముఖర్జీ సమర్పించు
శర్మిలీ
శక్తిమన్ కలర్
రాజోల్ ప్రొడక్షన్ నిర్మాత
శశికపూర్-
నరేంద్రసాహ్ విజయశ్రీ
సంగీతం: S.D.బర్మన్
ఆంధ్ర: గిరీష్ రిలీజ్ - వీనస్, శోభనా ఫిలింస్

శ్రీకాశవాణి

గురువారం, ఆగస్టు 23

విజయవాడ

ఉ॥ 8.20 కె సత్యనారాయణ నాదస్వరం. మ॥ 12.05 చిట్టిబాబు వీణ. సా॥ 9.15 తిరుపతి యాత్రా కేంద్రం గురించి ఆంగ్లంలో ప్రసంగం. 9.30 అవిభక్త నాటకం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6.40 సూక్తి ముక్తావళి: వి.వి.ఎస్. రామదాస్. మ॥12.05 ఎస్.ఎల్.ఎన్.శాస్త్రి వయొలిన్. 1.10 చిత్రసీమ. సా॥ 5.30 ఎం.ఎస్.పద్మారావు వేణువు. 8.00 మెరుపు వరాల జల్లులు, శ్రోతల ప్రశ్నలకు జవాబులు: డాక్టర్ ఎ.ఎ. వీరరాఘవరెడ్డి. 8.15 భ్రమరవిన్యాసం. వాద్యకృతి రచన తిరుమల శంకరశాస్త్రి 8.30 ఇండియాలో జరిగిన పెరుగుదలంతవరకు పెరిగివున్నదీ చర్చ. 8.45 జానపద గేయాలు: శ్రీకృష్ణుని పై గేయాలు. 9.20 రాగరాగిణి నాటిక రచన గొల్లపూడి మారుతిరావు.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.20 ఎ. శకకళ. మ॥ 2.50 సుగం సంగీత్ కారిడ. సా॥ 5.30 పద్మావనమ. 8.25 పద్మావతీ గోఖలే 8.35 పార్లమెంటులో వేడి.

మద్రాసు — ఎ

ఉ॥ 7.45 విద్యాంకర్: వీణ. మ॥ 12.04 ఎం.ఎస్. విద్దర్. .30 రంగవల్లి: వేణువు. సా॥ 5.04 కె.జి. జయన్. కె.జి. విజయన్. 8.04 ఎస్. శంకరన్. ఎస్.విశ్వనాథన్.

మద్రాసు — బి

ఉ॥ 7.15 పాశ్చాత్య సంగీతం. సా॥ 6.30 డాక్టరుగారి సలహాలు: డాక్టర్ పి. వాణిలక్ష్మి. 9.15 స్పాట్ లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

125 వ రోజు
విజయవాడ — శ్రీనివాసమహల్లో
నేడే చూడండి!
సురేష్ మూవీస్
జీవనతరంగాలు
కథ: శ్రీరామానాయుడు
దర్శకత్వం: తాతినేని రామారావు
నవయుగం
NVKR

సంస్మరణ

శ్రీ బి. మాధవరావు
1933-1970

హొటల్ పరిశ్రమలో సమర్థవంతంగా మీరు నిర్వాహకులు అర్పిస్తూ మూడు వర్షముల క్రింద మీరు వదలివెళ్ళిన మీ ఆశయాలను అనుసరిస్తూ మీరు ఏర్పరచిన సత్సంప్రదాయాలను గౌరవిస్తూ మీరు చూపిన బాటలో నడువగలమని దృఢ సంకల్పం పనుతున్నాము.

మేనేజిమెంటు & సిబ్బంది
హొటల్ మనోరమ.
వెల్కం హొటల్, విజయవాడ.

తప్పక చూడండి!
విజయవాడ: వినోదాల్లో!!
153 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె.రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:
వాసిరి నారాయణరావు
తారకరామలింగేశ్వర



అంజలీ పిక్చర్స్ కంబైన్స్
భక్త తుకారాం
అద్భుత సృష్టి
దర్శకత్వం: బి.మధుసూదనరావు
నిర్మాత: ఆదినారాయణరావు
లక్ష్మీ ఫిలింస్

YOUR DARK DAYS ARE OVER

బీహార్ స్టేట్ లాటరీస్
టికెట్టు కొనండి
రెండవ బహుమతి (1)
రూ. 25 000/-
4000 బహుమతులకు పైగా

38 TH DRAW ON 9 TH SEP

మొదటి బహుమతి (1)
రూ. 1,25,000
కన్సోలేషన్ బహుమతి (1) రూ. 5 000
(ఇతర సిరీస్‌లో అదే నెంబరు)
కన్సోలేషన్ బహుమతి (2)
రూ 1 000 ఒక్కొక్కటి
(ప్రాసిడింగ్ & పక్కనింగ్ నెంబర్లు)
మూడవ బహుమతి (1) రు 10 000
నాల్గవ బహుమతి (10 రు 1,000 ఒక్కొక్కటి
(ప్రతి సీరీస్‌లో 5)
ఐదవ బహుమతి (3 000) రు 50/- ఒక్కొక్కటి
(ప్రతి సీరీస్‌లో 1800)

FORTNIGHTLY DRAWS

మొదటి బహుమతి (1) రు 10,000/-
రెండవ బహుమతి (2) రు 1,000/-
(ప్రతి సీరీస్‌లో)
మూడవ బహుమతి (200) రు 50/-
(ప్రతి సీరీస్‌లో 100)
డ్రా తేదీలు:
25—8—73 & 1—9—73
మొదటి డ్రా 19-8-73 & 26-8-73 రెండవ డ్రా టిక్కెట్లు అమ్మబడును.

డైరెక్టర్, బీహార్ స్టేట్ లాటరీస్, పాట్నా.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర పజిల్ నెం. 1 (రిజిష్టరు)
సాతులూరు (P.O) 522549, గుంటూరు(జిల్లా) AP
నమూనా

9	6	12	11
14	5	15	4
13	10	8	7
2	17	3	16

2 మంచి 17

ముగింపు 19-9-73 రు 20,000 గెల్వండి
1 ఎంట్రీ రు. 1-00
4-9-73 లోపు మందుగా అందిన ఎక్కువ ఎంట్రీలకు రు. 1000 800 500 400 కన్సోలేషన్ రైటుగాక పోయినా నెం. 1 లో 4 నుంచి 19 వరకు గల అంకెలు వాడి ఎటుకూడినా 49 రావలెను ఎంట్రీలకు M.O. రశీదు జత చేయవలెను.

నేటి నుండి
విశాఖపట్నం — కృష్ణా పిక్చర్ ప్యాలెస్‌లో

తప్పక చూడండి!
స్నేహబంధం

ఆనందము లేనిదే జీవితము లేదు

డా॥ రాయ్
గుప్త రోగముల నివారణ

నవీన యుగములో ఎంతోమంది స్త్రీలు-పురుషులు రసమయ సౌందర్యము ఉండికూడ బలహీనత ఉండడమువల్ల జీవితముయొక్క ముఖ్యమైన మజమును పొందలేక పోతున్నారు. మా యొక్క 23 సంవత్సరాల అనుభవంతో తయారుచేసిన మందులవాడి జీవితంయొక్క సంపూర్ణసుఖమును పొందండి. పరమల బలహీనత విద్యుచ్ఛక్తి యంత్రములచే బాగుచేయబడును.

నివాసము
సంప్రదించువేళలు: ఉ॥ 8-00 నుండి 1-00; సా॥ 4-00 నుండి 9-30
రాయ్ మెడికల్ హాల్ అలంకారిలాకీస్ ఎదుట. విజయవాడ-3.
ఫోన్ 74658 (ఆదివారంరోజు మాత్రం తెరచి వుంచబడును)

అందర్ని ఆకర్షిస్తున్న ఏకైక కుటుంబ చిత్రం!

వట్టిమాటలు కట్టిపెట్టవోయి - శరభ
తిండిదొంగల ఏరిపట్టవోయి - శరభ
లంబగొండుల మట్టుపెట్టవోయి
నల్లడబ్బును బైటపెట్టవోయి
రాజకీయాలలో రంగులను మార్చేసి
జేబు నింపేవాళ్ళ దుయ్యబట్టవోయి
శరభ శరభా దమ్మరభ శరభా ....
ఆమ్మరభ దమ్మరభ ఆదుకోవయ్యా

2 వ వారం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పల్లెటూరి బావ
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు
దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ
సంగీతం: తాతినేని చలపతిరావు

ఈ చిత్రంలోని సంగీతంపై విజయవాడలోని ఔత్సాహిక సంగీత కళాకారులతో చిత్ర సంగీత దర్శకులు శ్రీ తాతినేని చలపతిరావుగారు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమము 23-8-73 రాత్రి 9-30 గంటలకు వివిధభారతిలో వినండి

నవయుగ
NVKR
(బ్రిస్టోల్ నార్టు ఇండియా: విశాఖపట్నం బర్మారిపాట్రి ఏజన్సీ లిమిటెడ్)

ఔత్సాహిక చిత్రకారులకు అపూర్వ అవకాశం! అలంకరణకు ఉపయోగపడే. గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబించే తైలవర్ణ చిత్రాలు 10/15 అంగుళాలలో తక్కువకాకుండా కావలయును. ఎన్నికయిన ఉత్తమచిత్రాలకు పారితోషికము ఇవ్వబడును. వివరములకు: ఆంధ్ర ఎకాడమీ ఆఫ్ ఆర్ట్స్ లిమిటెడ్, మధురానగరీకుటీర్ మోతీరావుపురం, విజయవాడ-520010

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao